TIMES OF VARTHA (13-01-2025)mmA_times of varha main (13-2).qxd 1/13/2025 10:29 AM Page 2



## యువజన దినోత్సవంలో రహీంకు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ఆడిటోరియంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీర్ మంచిర్యాల టీం రహీం బ్లడ్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలను గుర్తించి, రహీం బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం, ప్రేమ్ కుమార్ సింగ్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహించిన ప్రతి ఒక్కరికి, తమ సేవలను గుర్తించే ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతరం తిరుపతి, జిల్లా బాక్సింగ్ కోచ్ రాజేష్, జిల్లా సంఘాల సభ్యులు, యువజన మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గీతన్నలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..!

### కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న అన్నారు. పెరమళ్ళ జగన్నాథం భవనంలో ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌని వెంకన్న ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మరియు వివిధ గౌడ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులతో కలిసి కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం కల్లుగీత కార్మిక సంఘం పోరాట విజయమేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఎన్నికల ముందు ఇచ్చిందని ఇంతవరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కాటమయ్య



కవచం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కొంతమందికి అందించగలిగిందని ఇంకా చాలామంది గీత కార్మికులకు అందించవలసిందని అవి తక్షణమే అందించాలని కోరారు. అనంతరం రెండో వార్డ్ కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్, బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శులు సమ్మెట, వెంకన్న గౌడ్ ,అధ్యక్షులు జైరిపోతుల వెంకన్న గౌడ్, గునిగంటి కమలాకర్ గౌడ్, ధూపటి వినయ్ గౌడ్,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజల రాజేందర్ గౌడ్, కలుగీత కార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్ గౌడ్, మోడం వెంకటేశ్వర్లుగౌడ్, బబ్బురి ఉప్పలయ్య ,పానుగంటి వీరస్వామి గౌడ్ , గుదే వెంకన్న గౌడ్ మండ విక్రం గౌడ్, ఈరగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ గౌడ్, తండ కర్ణ తదితరులున్నారు.

# ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానంద

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానంద అని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు తెలిపారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో హాజరై, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మాట్లాడుతూ, స్వామి వివేకానంద సన్మార్గాన్ని ఆచరించి ప్రజలకు, ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, హిందువుల ఔన్నత్యాన్ని వివరిస్తూ, సర్వమత మహాసభలో తన ప్రసంగంతో భారతీయులను మేల్కొల్పారని తెలిపారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలన్నారు. అనంతరం జాతీయ యువజన



అవార్డు గ్రహీత టి సత్తయ్యతో పాటు మార్వాడి యువ మంచ్, యువతరం, రక్త దాన స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



స్వామి వివేకానంద జీవిత చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో బిజెపి పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని, ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ తిరిగి దేశ చరిత్ర గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజనీష్ జైన్, పెద్దపల్లి పురుషోత్తం, తులా ఆంజనేయులు, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, బోయిన హరికృష్ణ, వైద్య శ్రీధర్, జయ రామరావు, కంకణాల సతీష్, బుద్ధారపు రాజమౌళి, కాశెట్టి నాగేశ్వర్ రావు, మెరెడికొండ శ్రీనివాస్, ఆవిడపు రాజబాబు, చిరంజీవి, తరుణ్ లు పాల్గొన్నారు.

## యువత ఆశయ సాధనకు అనుగుణంగా ప్రభుత్వాలు అడుగులు వేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

యువత ఆశయాల సాధన దిశగా ప్రభుత్వాలు సరైన అడుగులు వేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె తెలిపారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏ దేశ పురోగతి అయినా ఆ దేశ యువత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. దేశాభివృద్ధిలో,పురోగతిలో, యువత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతీ తరాన్ని ముందుకు నడిపించేది యువశక్తేనని, ప్రభుత్వాలు యువతకు ఏం కావాలో ఆలోచించి, ఆచరణలో పెట్టాలన్నారు. పాలకులు యువతకు హామీలు ఇచ్చి, చేతులు దులుపుకోకుండా, యువత ఆశయాల సాధన దిశగా ప్రభుత్వాలు సరైన అడుగులు వేయాలన్నారు. స్థానికంగా యువత నడిపించే సంస్థల్ని నేతలు ప్రోత్సహించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో వారు పాలుపంచుకునేలా పాలకులు కృషి చేయాలని, యువశక్తి నిర్వీర్యం కాకుండా ప్రభుత్వాలు, పాలకులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చాకిటి రమేష్, లింగంపల్లి అభిలాష్ లు పాల్గొన్నారు.

## మేధస్సుకు పదును పెట్టె క్రీడ చదరంగం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



చదరంగం మంచి క్రీడా అని, మేధస్సుకు పదును పెట్టె క్రీడ చదరంగం అని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి లు తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని పాలచెట్టు నందు పంచముఖి హనుమాన్ దేవాలయం టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 10 వేల రూపాయల నగదు పారితోషకంతో ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల స్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏరియా జీఎం జి దేవేందర్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరాజ్ ఉర్ రెహమాన్, పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థాన ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి అనంతచార్యులు హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏరియా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ, చదరంగం ఆటను అలవాటు చేసుకోవడం వలన భవిష్యత్తులో మంచి నడవడికకు ఉపయోగపడుతుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. పిల్లల ఆలోచన విధానంలో మార్పు రావడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి, రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజు ఉర్ రెహమాన్ మాట్లాడుతూ, పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా, జీవితంలో సక్సెస్ కావడానికి ఇలాంటి ఆటలు పిల్లలకి ఎంతగానో అవసరమని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటల వైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో సుమారు 150 మంది చదరంగం క్రీడాకారులు పాల్గొనగా, కీళ్లకార్లకు టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ ఉచిత బోధన్ సదుపాయం కల్పించింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృష్ణచైతన్య ఆచార్య, డి శంకర్ రావు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, చీఫ్ ఆర్బిటార్ అంబాల కల్పన, ఆర్గనైజర్ ఎం రవీందర్, శివకృష్ణ, సమ్మయ్య, వామన్, ఎం శృతి లు పాల్గొన్నారు.

## రాంచీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సెంట్రల్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ (సిసిఎల్) ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ఆదివారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అన్ని బొగ్గు కంపెనీలలో బొగ్గు గనుల కార్మికులకు మెరుగైన కార్పొరేట్ వైద్య కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని బిఎంఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12, 2024న ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన బొగ్గు గనులలో భద్రత సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కె లక్ష్మారెడ్డి ఈ అంశాన్ని లేవలెత్తారన్నారు. బొగ్గు గనుల కార్మికుల కార్పొరేట్ మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అవసరాన్ని బలంగా వినిపించారని, దీనికి స్పందిస్తూ, ఆ డిమాండ్ ను ఆమోదింప చేస్తూ, నేడు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాంచీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన 300 కోట్ల నిధులను సిసిఎల్ కేటాయించిందన్నారు. ఈ సందర్భంగా బిఎమ్ఎస్ తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ప్రస్తుత సమాజంలో యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ పిలుపునిచ్చారు. సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అజీమొద్దీన్ మాట్లాడుతూ, నరుడే నారాయణుడిని, మానవసేవే మాధవసేవ అని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. కుల, మత, లింగ, జాతి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆయన నిదర్శనమని తెలిపారు. యువతకు స్వామి వివేకానంద రోల్ మోడల్ అని, ఆయన బ్రతికింది కేవలం 39 సంవత్సరాలు అయినప్పటికీ, ఆయన స్ఫూర్తి వెయ్యేళ్ళ వరకు చెరగని మహా అధ్యయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, మాయ రమేష్, సతీష్, రమేష్, పృధ్విరాజ్, షారుక్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం..

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు

**టైమ్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులను ఇండస్ట్ అరెస్టు చేయడం రాష్ట్రం లో శాంతి భద్రతలు క్షినించ్చాయి.. ప్రతి పక్ష పార్టీ నాయకులకు రక్షణ లేకుండా పోయింది. పార్టీ కార్యాలయాల మీద దాడులు పెరిగాయి.. ఏ సందర్బం వచ్చిన ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటి గా మారింది.. ఈ రోజు అరెస్ట్ చేసిన వారిలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎక్స్. ఎంపీపీ.తాటికొండ సీతయ్య. జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్.. బి ఆర్ ఎస్ వి నియోజక వర్గ అధ్యక్షులు గునిగంటి సంతోష్. నాయకులు. మేకల శాంతయ్య ఉన్నారు..

## చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**

మండల పరిధిలోని బొప్పారం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బొప్పారం గ్రామానికి చెందిన చిర్ర తిరపమ్మ 26500,చిర్రా వెంకట్రావమ్మ 23500, గునుగుంట్ల విజయ24500 రూపాయల చెక్కులను చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు,జోన్ ఇంచార్జ్ బందెల నాగర్జున, చింతకాని మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సట్టు వెంకటేశ్వర్లు, బొప్పారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె అలీమ్, మండల నాయకులు చిర్ర సుబ్బయ్య, రాము,గోగుల శీను, చల్ల వెంకటేష్,రామలింగయ్య, మొదలగువారు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన..

**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అనంతసాగర గ్రామానికి మంజూరైన 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం నున్న సిసి రోడ్లకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సింగారపు రవి శంకుస్థాపన చేసినారు. కార్యక్రమంలో ఆ గ్రామ ఇన్చార్జీలు తూము కోటేశ్వరరావు, బం దెల నాగార్జున్, కాంగ్రెస్



నాయకులు ఓర్సు వీరభద్రం, చింతకాని మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, నూతలపాటి వెంకటేశ్వరరావు బత్తుల శ్యాంసుందర్ ఇటుకరాల లెనిన్, చల్ల అచ్చయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు,మర్రి త్రిపాటి పత్తిపాటి ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజానీకం గ్రామాలకు సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయించిన మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

TIMES OF VARTHA (13-01-2025)mmA_times of varha main (13-2).qxd 1/13/2025 10:29 AM Page 3



# నేలపైన హరివిల్లు.. అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు..

- బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..
- ముఖ్య అతిథిలుగా సీఐ నర్సింహా రాజు, జబర్దస్త్ ఫేమ్, కెసిఆర్ సినిమా నిర్మాత రాకింగ్ రాకేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాకరా సంక్రాంతి పురస్కరించుకుని ఆదివారం నాడు రాజు కలని దుర్గామాత గుడి ఎదురుగా నిర్వహించిన ముగ్గుల పోటీలు సందడిగా జరిగాయి. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కార్పొరేటర్ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న విషయం విదితమే. బాలానగర్ డివిజన్ పరధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు సాయంత్రమే ప్రాంగనానికి చేరుకున్నారు. వయోభేదం లేకుండా పాల్గొని అందమైన రంగవల్లులును తీర్చిదిద్దారు. ఒక్కొక్కరు పోటాపోటీగా వేసిన ముగ్గులు ముచ్చట గొలిపాయి. రకరకాల రంగులతో వేసిన చుక్కల ముగ్గులు నేలపైన హరివిల్లును తలపించాయి. వివిధ రకాల కాన్సెప్టులతో మహిళలు వేసిన ముగ్గులు స్థానికులను ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమానికి



బాలానగర్ సీఐ నర్సింహా రాజు, కెసిఆర్ సినీనిర్మాత రాకింగ్ రాకేష్, ముఖ్య అతిథిలుగా హాజరుకాగ ఎస్ఐ హాజీ మియా అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను అతిథులు తిలకించి అభినందించారు. మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ రవీందర్ రెడ్డిని సీఐ నర్సింహా రాజు కొనియాడారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి చక్కటి వాతావరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారన్నారు, మన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. భావితరాలకు పండుగ సాంప్రదాయాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహనా కూడా కల్పించారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పంజా రాంచందర్, జెరూపోతుల రవీందర్,దండు రవి కుమార్, మొహమ్మద్ ఖాజా వ్యవహారించారు. అనంతరం సృజనాత్మకతతో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించిన న్యాయ నిర్ణేతల బృందం ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేసింది. వీరిలో మొదటి బహుమతి మన్నే శ్రీలత,రెండవ బహుమతి సుకన్య , మూడోవ బహుమతి ప్రవిళిక, నాల్గొవ బహుమతి సుమలత , పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు .



## కాంగ్రెస్ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,ఉప్పల లింగస్వామి,గునిగంటి రాజు,చిలువేరు అంజయ్య,ఇషా ఖాన్,దూసరి నారాయణ,బొమ్మని రఘు,దూసరి శ్రీశైలం, సికిలమెట్ల ప్రసాద్,క్రీడాకారులు అభిమానులు తదితరులున్నారు.

## స్వామి వివేకానంద జయంతి..

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 122 డివిజన్ వివేకానంద నగర్ లో ప్రధాన కూడలి వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి 124 డివిజన్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానికులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూడా మన సంస్కృతులను సాంప్రదాయాలను అద్దం పట్టినట్టు మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. మహనీయులు చూపిన బాటలో మన భావితరాలకు నడిపించే భాధ్యత అందరూ తీసుకోవాల్సిన అవసరం తప్పనిసరి అయిపోయిందని అప్పుడే మంచి సమాజం నిర్మాణం అవుతుందని విద్యావంతులకు మేధావి సమాజానికి వివేకానందుడు మంచి స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, సాయి గౌడ్, అనిల్, రాజు, అరవింద్ కుమార్, ఏండి మున్నెర్, రవి, ప్రభాకర్, నర్సింహ, సాగర్, రాజు, జనార్ధన్, చింటూ, మాధవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..

తెలంగాణ ఉద్యమ నాయకులు రాములు గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు రాములు గౌడ్ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పచ్చని తోరణాలు రంగురంగుల రంగవల్లులు, బసవన్నల ఆటపాటలు సంక్రాంతి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు.

## జనని యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా జనని యూత్ సభ్యులు మాట్లాడుతూ.స్వామి వివేకానంద దేశానికి చేసిన సేవలను కొనియాడారు.స్వామి వివేకా నందను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు ధర్మయ్య,సాయిలు,గంగాధర్ గంగాకిషన్,సుభాష్ పటేల్, పీరు గొండ, మటం మహారాజ్, మాధవ్ రావు,జనని యూత్ సభ్యులు అశోక్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన...

- నేటి యాంత్రిక యుగంలో జర్నలిస్టులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు
- ధన్యవాదాలు తెలియజేసిన టియుడబ్ల్యూజే నేతలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివేకానందనగర్ కాలనీలోని బండారు ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల సద్ద వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అత్యంత అవసరం అన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టర్ సుశృత్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈకో, టుడిఇకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ గుండె వైద్య శిబిరంలో 60 మంది జర్నలిస్టులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. నిత్యం మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు ఎక్కువ శాతం బిపి, షుగర్ తో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వైద్య సహాయం చేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో జర్నలిస్టులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వాహకులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తరపున, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు నాయకులు మామిడాల రవీందర్ రెడ్డి, పరమేష్, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, రాహుల్, నాగరాజు యాదవ్, మాణిక్యరెడ్డి, శేషారెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, లక్ష్మణ్, హరి, భాస్కర్, చంద్ర, బంటు ప్రవీణ్, అంజిబాబు, నగేష్, కిషోర్, నరసింహ, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## వివేకానంద పాఠశాలలో వివేకానంద జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలను బోధన్ లోని శ్రీ వివేకానంద పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్,పట్టణ అధ్యక్షులు,వివేకానంద పాఠశాల డైరెక్టర్ హరి కృష్ణ మాట్లాడుతూ..స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఎదగాలని అన్నారు.వివేకానంద చికాగో ప్రసంగంలోని అంశాలను వారు ప్రస్తావించారు. సోదరి నివేదిత సహా వేలాది మంది పాశ్చాత్యులను స్వామి వివేకానంద ప్రభావితులను చేశారని గుర్తుచేశారు.బాలగంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్,మహాత్మాగాంధీ,శ్రీఅరబిందో సహా అనేక మంది స్వాతంత్ర్యవీరులకు స్వామి వివేకానంద స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.నేటి యువత స్వామి వివేకా నందను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు జయప్రకాష్,మండల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సురేష్,విజయ సాయి విద్యాసంస్థల డైరెక్టర్ చక్రవర్తి,వాణి విద్యా నికేతన్ కరస్పాండెంట్ రాజన్,హనుమంతరావు,ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ సూర్య ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల డైరెక్టర్లు గజానాన్,సంతోష్ పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీలో రిటైర్డ్ ఎంఈఓ బాలగంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలుగుదేశం పార్టీలో చేరికలు మొదలయ్యాయి.ఆదివారం రిటైర్డ్ ఎంఈఓ బాలగంగాధర్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు.పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి కోట గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాల గంగాధర్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనకు తెలుగుదేశం పార్టీతో అనుబంధం ఉన్నప్పటికీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకుండా తెలుగుదేశం పార్టీకి మద్దతు దారుడుగా ఉన్నానన్నారు. ఈనాటి రాజకీయ పరిణామాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ యొక్క విలువలు కలిగిన పార్టీ కోసం ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. బోధన్ నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇంచార్జ్ దేగం యాదగౌడ్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోట గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంతరావు, పావులూరి వెంకటేశ్వరరావు, బొబ్బ నరసింహారావు, రమేష్, ముమ్మనేని సాయిబాబా, రావెల శ్రీనివాస్, కృష్ణారెడ్డి, భాస్కర్, సచిన్ పటేల్, విట్టల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మాజీ సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి , పుట్టినరోజు వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి బాల నగర్ లో పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో మూసాపేట్ ఎమ్మెస్ నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, ముఖ్యఅతిథిగా పాల్గొని పిజెఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపించిన విజయం కోసం నిలిచిపేదల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. బాలనగర్, మూసాపేట లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు పెద్ద ఎత్తున , పాల్గొన్నారు..

## వైద్య శిబిరాన్ని సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే- ఐజేయు మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుస్రుత్ నేతృత్వంలో బండారు ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు విధినిర్వహణలో అదేవిధంగా వృత్తిపరమైన ఒత్తిడి లకు లోనై ఎంతో మంది జర్నలిస్టులు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుంటే వ్యాధులను అరికట్టే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు , జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
12-01-2025


# జీజీహెచ్ ఘటనలపై ప్రభుత్వం స్పందించాలి

## కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో తరచూ జరుగుతున్న వివాదాస్పద ఘటనలపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్. ఆర్. భవన్ కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ జీజీహెచ్ లో తరచూ వివదాస్పద ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నుంచి, జిల్లా అధికారుల నుంచి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల రెంజల్ మండలం కల్యాపూర్ గ్రామానికి చెందిన మహిళా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే చేర్పించుకోవడానికి సిబ్బంది నిరాకరించడం, సిటీ స్కాన్ సిబ్బంది లేకపోవడం, ఎమ్మెల్యే కలగజేసుకుంటే గాని ఆసుపత్రి సిబ్బంది స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. సోషల్ మీడియాలో ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై విమర్శలు వెల్లు వెత్తుతున్నా ఏమాత్రం పట్టించుకోని జీజీహెచ్ సూపరింటెండ్.. శనివారం రోజున తన కార్యాలయాన్ని పుట్టినరోజు వేడుకలకు వేదికగా మార్చుకోవడం, వైద్యులు, సిబ్బంది సైతం పేషెంట్లను వదిలి శుభాకాంక్షలు చెప్పడానికి పోటీలు పడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు చికిత్స సంగతి అటుంచి, కనీసం ప్రవేశం దొరకడం లేదని ఆరోపించారు. కనీసం స్ట్రెచర్లు అందుబాటులో లేవని, సిటీ స్కాన్ ఆపరేటర్లు సరిపడా లేకపోవడం, ఎమ్మారై యంత్రం లేకపోవడం వల్ల పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల మూత్రశాలలు అత్యంత దుర్గంధ పూరితమయ్యాయన్నారు. పేషెంట్లకు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలపై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కు పార్టీగా ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపై జిల్లా ప్రజా ప్రతినిధులు సీరియస్ గా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నగర నాయకులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, కే. గణేష్, ఎం. సాయిబాబా, నర్సక్క, అశోక్ పాల్గొన్నారు.

## యువత వివేకానంద జీవనాన్ని అధ్యయనం చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాదు సిటీ

స్వామి వివేకానంద జీవనాన్ని, సాహిత్యాన్ని నేటి యువత అధ్యయనం చేయాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ఆయన స్వామిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని తెలిపారు. స్వామిజీ స్వరూపమే ఒక సందేశమని, ఆయన ఆహార్యం, మాట, శరీరం, జ్ఞానం, వినయం, నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేయాలని కోరారు. స్వామిజీ యువతకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పుస్తకాలు, ప్రసంగాలు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెండెం రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్, న్యాయవాదులు ఆశా నారాయణ, పడిగెల వెంకటేష్ విఘ్నేష్, పులి జైపాల్, అరేటి నారాయణ, రణదీశ్, సుజీత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నిజామాబాద్ నగరంలోని గాజుల పెట్ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పండిత పరిషత్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాదు సిటీ



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన జడ్పీహెచ్ఎస్ సారంగపూర్ తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ హిందీ ప్రచార సభ సమావేశ మందిరంలో జరిగిన సంఘం రాష్ట్రసర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సహ అధ్యక్షుడిగా ఎన్నికైన ఘనపురం దేవేందర్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి కాంతి కృష్ణ, కోశాధికారి భిక్షపతి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండి జమీలుల్ల, ప్రధాన కార్యదర్శి కె. వి. రమణాచారి, వివిధ జిల్లాల సంఘ అధ్యక్షులు అభినందించారు. చిరకాల వాంఛ అయిన పండితుల అప్గ్రేడేషన్ ప్రమోషన్లు సాధించిన తమ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ సంఘం ద్వారా తెలుగు హిందీ ఉర్దూ పండితుల శ్రేయస్సుకు హక్కుల సాధనకు కృషి చేస్తానని అన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

హిందూవాహిని, ఎడపల్లి యువకులు, నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు వివేకానందుని జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంలోని మంగల్పాహాడ్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి హిందూ వాహిని జిల్లా ప్రముఖ్ శ్రీపాద్ పాటు నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, హిందూవాహిని, బీజేపీనాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎడపల్లి మండలం కుర్నాపల్లి, ఏఆర్పీ క్యాంప్, మంగల్పాహాడ్, బ్రాహ్మణపల్లి గ్రామాలలో పార్టీలకు అతీతంగా స్వామి వివేకానందుని విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా హిందూ వాహిని ప్రముఖ్ శ్రీపాద్ మాట్లాడుతూ...జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న జరుపబడుతుందని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా విస్తరింప జేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో నేటి యువత వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. స్వామి వివేకానంద జయంతి అంటే ప్రతి భారతీయుడి గుండెను సగర్వంగా ఉప్పొంగించే రోజని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు తేలికగా ఆకర్షితులు అవుతున్నా రని చెడు వ్యసనాలను వీడి స్వామి వివేకానందుని ఆశయ సాధనలో ముందుకు నడవాలని అన్నారు. జయంతి వేడుకల్లో హిందూ వాహిని జిల్లా కార్యదర్శి మీసాలరఘు, సాయి, అనిరుద్, నిశాంత్, అరుణ్, గ్రామ పెద్దలు కందగట్ల రామ్ చందర్, శంకర్ నాయుడు, ఆకుల శ్రీనివాస్, అత్మేలా శ్రీనివాస్, శ్రీనివాస్, చారి, సదానంద్, గుంజరి రెడ్డి. రత్నాకర్, నవీన్, లక్ష్మణ్ , చైతన్య, బట్టురాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ఉద్యమ యోధుడు కామ్రేడ్ శావులం సాయిలు ఆశయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాదు సిటీ

రైతాంగ, కార్మిక ఉద్యమాలను నిర్మించినప్పుడే శావులం సాయిలుకు నిజమైన నివాళులని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో శావులం సాయిలు 29వ వర్ధంతి సందర్భంగా నగరంలో కోట గల్లి నీలం రామచంద్రయ్య భవన్లో నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ శావులం సాయిలు రైతు కూలీలను ఐక్యం చేసి జీతాగల్ల సమస్యలు, రైతు కూలీరెట్ల పెంపుకై అనేక ఉద్యమాలను చేశారని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల పోరాటంలో, నిజాం సాగర్ నీటి కోసం జరిగే పోరాటంలో ముందున్నాడని, రైతు కూలీల రాజ్యం పేదల రాజ్యం కావాలని కోరుకున్నాడని, 1996లో అతివాద పీపుల్స్ వార్ అతీ కిరాతకంగా శావులం సాయిలును చంపివేశారని అన్నారు. ఆయన చనిపోయిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని అన్నారు. నేడుకేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, ఈ దేశ వనరులను ఆశ్రిత పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, ఆయన పోరాట స్ఫూర్తి తో రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, నగర నాయకులు శివకుమార్, పిడిఎస్యు జన్నారపు రాజేశ్వర్, దేవిక, న్యూడెమోక్రసీ నాయకులు రమేష్, రాజు, శంకర్, సాయిలు, గణేష్, మీరయ్య పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే

### ఆరెట్టి నారాయణ ఆశయం సంస్మరణ సభలో వక్కలు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాదు సిటీ

సాహితీ వేత్త, ప్రజా కవి ఆరెత్తి నారాయణ 13వ సంస్మరణ సభను మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక వేదిక, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆరెట్టి నారాయణ చిత్రపటానికి వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ఆరెట్టి నారాయణ కవిగా, కళాకారుడిగా, సాహితివేత్తగా, సిద్ధాంత అవగాహనతో అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం ధ్యేయంగా చివరి వరకు ప్రయత్నించారని అన్నారు. ప్రముఖ కవి బి ఎన్ బి, ఆరట్టి రోహిణి మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో అనేక మంది ప్రజా కవులను, సాహితివేత్తలను తయారుచేసి ప్రజలను చైతన్య పరచటంలో ఆరెట్టి నారాయణ విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిల్ప లింగం మాట్లాడుతూ నారాయణ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాగా ఉందని, మార్క్సిజం సిద్ధాంతం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. అనేక సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి సరళమైన భాషలో విషయాన్ని తెలిపే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రామ్మోహన్రావు, సిఐటియు నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య, కృష్ణ, మహిళా సంఘం నాయకులు లావణ్య, అనసూయమ్మ, కళాకారులు సుదర్శన్, నర్సారెడ్డి, చంద్రశేఖర్, రవి, గాయకురాలు విజయ, స్వయం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గాజుల్ పేట్ లోని విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు యువతకు స్వామి వివేకానంద సూక్తులు ఎంతో అవసరమని జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. వారి చూపెట్టిన మార్గంలో నడిస్తే యువత విజయాలు సాధిస్తారని అన్నారు. ప్రభుత్వాలు యువతకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, కరిపే రవింధర్, తోట రాజశేఖర్, కోడూరు స్వామి, విజయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు నగరంలోని గాజుల్ పేట్ లో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అద్యక్షులు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ స్వామి వివేకానందుడు యువతకు స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్, ఇందూర్ క్లబ్ కోశాధికారి పి. రాఘవేందర్, పూర్వాధ్యక్షులు ఇరుమల శివలింగం, ప్రోగ్రాం చైర్మెన్ పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కనే జంతు వ్యర్థాల డంపు..





## దుర్వాసనతో ప్రయాణికులకు ఇబ్బందులు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో రోడ్ల ప్రక్కనే వ్యర్థాల డంపింగ్ సమస్య ప్రజలను, అధికారులను వేధిస్తోంది. గ్రామాల్లో రోడ్లను డంపింగ్ యార్డ్ ల్లా మార్చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారస్తుల నిర్లక్ష్యంఅధికారుల చిన్నచూపు వెరసి వాహనదారులు, ప్రయాణికులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతున్నాయి. ఎడపల్లి గ్రామ శివారులోని నీళ్ల మడుగు వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై మాంసం విక్రయదారులు జంతు కళేబరాలను, వ్యర్థాలను వేయడంతో అవి కుళ్లిపోయి భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని దీంతో అటువైపుగా వెళ్లే ప్రయాణికులు పడే బాధలు వర్ణనాతీతం అని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మాంసం వ్యాపారస్తులు తాము విక్రయించే కోళ్లు, మేకల వ్యర్థాలను పెద్ద ఎత్తున ప్రధాన రహదారి పక్కనే పారవేయడం తో కుళ్లిపోయి వ్యర్థాలు దుర్వాసనను వెదజల్లుతున్నాయి. ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం కొనసాగే సంతకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులు, మాంసాన్ని పెద్దఎత్తున కొనుగోలు చేస్తుంటారు. దీంతో విక్రయదారులు కోళ్లను, మేకలను కోసి వ్యర్థాలను నిర్లక్ష్యంగా ప్రధాన రహదారి ప్రక్కనే వేయడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే సమీప పంట పొలాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎడపల్లి గ్రామశివారులోని పులి చెరువు, పెద్ద వాగుతో పాటు నీళ్ల మడుగులో జంతువులవ్యర్థాలను పెద్ద ఎత్తున పారవేస్తుండడంతో గాలి, నీరు కలుషితమవుతున్నాయని, వీటి కారణంగా పలువురు కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నీటిని తాగడంవల్ల నోరులేని జీవాలు రోగాల బారిన పడుతున్నాయి. ఈ రహదారి వెంటే జిల్లాస్థాయి మండలస్థాయి అధికారులు ప్రతిరోజు వెళ్తున్నా ముక్కు మూసుకుని వెళుతూ ఉన్నారే తప్ప జంతు కళేబరాలను, వ్యర్థాలను డంప్ చేయకుండా నిలువరించలేక పోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి జంతు కళేబరాలను, వ్యర్థాలను గ్రామానికి దూరంగా వేసే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

TIMES OF VARTHA (13-01-2025)mmA_times of varha main (13-2).qxd 1/13/2025 10:29 AM Page 5



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాదు సిటీ

స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం ఖిల్లా రామ్ మండల అధ్యక్షుడు కోడూరు నాగరాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది. స్థానిక కార్పొరేటర్ ఎల్లెందుల మమత ప్రభాకర్ గుప్త, కార్పొరేటర్లు సుంకరి నారాయణ, సాయి వర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి బుస్సాపూర్ శంకర్, వివిధ మండలాల బీజేపీ అధ్యాక్లు తారక్ వేణు, గోపాల్, ఆనంద్ రావు, కిషోర్ ఎప్పకాయల, పుట్ట వీరేందర్, మటం పవన్, మారుతి, చంద్రకాంత్., సుందర్ సింగ్ రాథోడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా జట్టు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాదు స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టు ఖరారైనట్లు నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఈ ప్రక్రియలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది క్రీడాకారులను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ



రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20 తేదీలలో కరీంనగర్ జిల్లాలో నిర్వహించబోయే 46వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోచ్ ఎండి జావిద్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, సుమన్, కిషోర్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్,

# శివాలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పలు దేవాలయాలను హైకోర్టు మాజీ న్యాయ మూర్తి, తెలంగాణ మొట్టమొదటి లోకాయుక్త వెంకట రాములు ఆదివారం సందర్శించి పూజలు నిర్వహించారు. పట్టణం లోని చక్రేశ్వర శివాలయం, ఎల్లమ్మ ఆలయం, ఆచన్ పల్లి లోని మారుతి మందిరం, శక్కర్ నగర్ లోని రామాలయాన్ని సందర్శించారు. ఆయనతో పాటు బోధన్ న్యాయస్థానం లోని న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మండల యాదవసంఘం నూతనకమిటి ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

మాక్లూర్ మండల యాదవ సంఘం నూతన కమిటీని,ఆదివారం ఎన్నుకున్నారు. మండల పరిధిలోని బోర్గం గ్రామంలో గల ఎల్ ఎం జి ఫంగ్షన్ హాల్లో,మండల అన్నిగ్రామాల యాదవులు కలిసి,మండల యాదవ సంఘం అధ్యక్షులుగా కె సంజీవ్,గౌరవ అధ్యక్షులుగా మేడిద గంగాధర్ ను ఎన్నుకున్నారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా మోతే రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా ఊరిడి మల్లేష్ , సలహాదారులుగా గోవూరి ఒడ్డెన్న, నర్సయ్య, కోశాదికారిగా అర్జీ నాగేష్,మండల యువజన అధ్యక్షులుగా ఇదులాయి సుమన్,ప్రధాన కార్యదర్శిగా మాముల్ల రవి ని ఎన్నుకున్నారు .కార్యక్రమంలో మాక్లూర్ మండల అన్నిగ్రామాల యాదవ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా నాయక్ వాడి అపర్ణ

**నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నాయక్ వాడి అపర్ణ శ్రీనివాస్ రావు పాటిల్ ను నియమించారు. తనపై నమ్మకంతో తన నియామకానికి కృషిచేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబకు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావుకు, ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీకి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్, జగిత్యాల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డికి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బాయ్, నుడా చైర్మన్ అధ్యక్షుడు కేశవేణు, జిల్లా ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇచ్చిన సక్రమంగా నిర్వర్తిస్తానని, అలాగే జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను పటిష్టపరిచే విధంగా కృషి చేస్తూ నడుచుకుంటానని ఈ సందర్భంగా అపర్ణ తెలియజేశారు.

# పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ క్షమించదు..

**అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం చెందిన ఆ పార్టీలో పోచారం ఎందుకు చేరారుచెప్పాలి?...**

**కొంతమంది నాయకులు పార్టీ మారిన ప్రజలు బి ఆర్ఎస్ లోనే ఉన్నారు...**

**బాన్సువాడలో బి ఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించాలని కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కవిత బాన్సువాడలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనసాగుతున్నారని ప్రశ్నించారు? కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన ఆ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే, కానీ చేతల ప్రభుత్వం కాదని బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతుల కోసం కేసీఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ముఖ్యంగా మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తుందని, గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయే లేదని ఎత్తిచూపించారు. గురుకులాల్లో తిండి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషా ఆహారం తిని విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి 1000 కోట్ల చొప్పున, కేసీఆర్ 10000 కోట్లు ఇచ్చారని, కాంగ్రెస్ పాలనలో ఏడాదికి 1000 కోట్లు పోచారం తీసుకురాగలుగుతార? ప్రజలకు పనికిరాని పార్టీ మారేడు ఎందుకు అని ప్రశ్నించారు? కొంతమంది నాయకులు పార్టీ మారిన టిఆర్ఎస్ తో ప్రజలు కార్యకర్తలు ఉన్నారని, బాన్సువాడ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు.అంతకుముందు బాన్సువాడ పట్నంలో ఎమ్మెల్సీ కవితకు టిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు దాదాన్న గారి విఠ్రలావు మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ తోపాటు బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ వార్డ్ మెంబర్ మోచి గణేష్, నాయకులు శివకుమార్ సూరి, రమేష్ యాదవ్, ఆటో మౌలా, గౌస్ ,ఎర్రవటి సాయిబాబా, అఫ్రో జ్, చాకలి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికే ఆదర్శం

**- 18 సం.ల నుండి రక్తదానంలో సేవలు చేయడం అభినందనీయం**

**- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త భిక్కనూరు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సముహం 18 వ సం.ర వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 వ సం.లో ఏర్పాటు చేశామన్నారు. గత 17 సం.ల నుండి 25 యూనిట్ల రక్తాన్ని, తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని, కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను, 250 కి పైగా రక్తదాన శిబిరాలను ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి రక్తదాతలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త కొరత లేని సమాజాన్ని తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణం అని అన్నారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పాత్రికేయ మిత్రులకు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ ఫ్రైమ్స్ చైర్మన్ చిలువేరి మారుతి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయమని, రక్తదానానికి రక్తదాతలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని అన్నారు. భవిష్యత్తులో రక్తదాన శిబిరాలను నిర్వహణకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్, కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్, గంప ప్రసాద్, జమీల్ హైమద్, ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ, సాయి, అంజల్ రెడ్డి, సుధాకర్, నరేందర్ గౌడ్, రోశయ్య లు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం...

# బతుకమ్మ,బోనాలతో స్వాగతం పలికిన మహిళలు

**గజమాలతో స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు...ఆటో డ్రైవర్ల స్వాగతం....హో**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత బాన్సువాడ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి బాన్స్వాడకు చేరుకుంది. బాన్స్వాడకు చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు మహిళలు బతుకమ్మలతో, బోనాలతో,మంగళ హారతులతో స్వాగతం పలుకగా, గులాబీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు, ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు గులాబి జెండాలు కట్టుకొని ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున చేరుకున్న మహిళలు, గులాబీ శ్రేణుల మధ్య ఎమ్మెల్సీ కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, కోయగుట్ట వద్ద గల అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. కవిత రాక సందర్భంగా బాన్సువాడ పట్టణం గులాబీ మయంగా మారిపోయింది. కన్ని విని ఎరుగని రీతిలో ఎమ్మెల్సీ కవితకు గులాబీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె పర్యటనలు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఓటు వేసి కాంగ్రెస్కు పట్టం కడితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారంటూ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి కి, ఎప్పుడెప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత జైలుకు పంపాలని కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. తాము ఉద్యమ పార్టీ నుంచి వచ్చిన వాళ్ళమని కాంగ్రెస్ నాయకుల కుట్రలకు తాము వెనుక అడుగు వేయలేమని కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరేవరకు తమ గులాబీ పార్టీ పోరాటం చేస్తుందని కవిత వెల్లడించారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన భయపడకుండా ముందుకు కొనసాగుతామని తెలిపారు.



# బడా పహాడ్ లో షాదుల్లా హుస్సేన్ బాబా దర్గాలో ఎమ్మెల్సీ కవిత చాదర్ సమర్పణ..

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:

ఎమ్మెల్సీ కవితకు అడుగడుగుల భార స శ్రేణులు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. కవిత ఆదివారం బాన్సువాడ పర్యటనలో భాగంగా బడా పహాడ్ హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుసేని బాబా దర్గాలో ప్రత్యేక పూజ ప్రార్థనలు చేశారు. అనంతరం చాదర్ ను సమర్పించారు. ప్రజలందరికీ సుఖ సంతోషాలతో, అన్నదాతలు పాడి పంటలతో వర్ధిల్లాలంటూ ఎమ్మెల్సీ కవిత ప్రార్థించారు.నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో గల పెద్దగుట్ట లోని హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేనీ బాబా దర్గాలో ఎమ్మెల్సీ కవిత చాదర్ ను సమర్పించారు. బడా పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా



పర్యటనలో భాగంగా బాన్సువాడ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముందు బడా పహడ్ దర్గాను కాలినడకన సందర్శించిన కవిత అక్కడ చాదర్ ను సమర్పించారు. కవిత వేంట బోదన్ నియోజకవర్గ ఇంచార్జీ అయోషా, మాజీ టిఎస్ పిఎస్సీ మెంబర్ సుమిత్రా నంద్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
12-01-2025


# రాష్ట్ర స్థాయిలో క్రికెట్ జట్టుకు మండల వాసి ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

జిల్లాలోని రాజంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆముద సౌమ్య నాగరాజు కుమారుడు ఆముద మణికంఠ రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. గత సంవత్సరం డిసెంబర్ 16 తేదీ నుండి 26 తేదీ వరకు ఉమ్మడి నిజామాబాదు జిల్లా జట్టులో అండర్ 14 లో ఆడి మంచి ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన మణికంఠ ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు మణికంఠ తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మణికంఠకు మెలకువలు నేర్పుతున్న కోచ్ రియాజ్ యొక్క ఫలితమే అని ఆముద సౌమ్య నాగరాజు పత్రిక సమావేశంలో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.





## పిట్లంలో స్వామి వివేకానంద 162 జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

స్వామి వివేకానంద గారి 162 వ జయంతి సందర్భంగా పిట్లం మండల కేంద్రము లోని తిమ్మానగర్ రోడ్ లో పౌల్ట్రీ ఫామ్ చౌరస్తా వద్ద ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించడం జరిగింది. అలాగే పిట్లం పట్టణ కేంద్రంలోని బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విగ్రహ స్థలం కొరకు భూమి కేటాయించి అదే స్థలం వద్ద ఆయన విగ్రహ స్థలం భూమి పూజ చేసి కాషాయపు జెండా ను మోహన్ రెడ్డి గారు ఎగురవేశారు.అతి తొందరలోనే అక్కడ ఆ మహనీయుని విగ్రహం స్థాపించడం జరుగుతుంది. కావున యువత స్వామి వివేకానంద సూక్తులతో స్ఫూర్తి తో ముందుకు నడువాలని భారత దేశం పట్ల ప్రతి ఒక్క పౌరుడు జాతీయత భావంతో మెలగాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భజ్ రంగ్ ధళ్ సంయోజక్ మంచి రంజిత్,నాగరాజు, పవన్, వినాయక్, ప్రణయ్, అశోక్ రాజ్, ఉడుగుల రాము ,దయానంద్ సర్, రమేష్ ,శ్రీధర్, విక్రం, శ్రీకాంత్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంగం మండల ఉపాధ్యక్షులు శివయ్యను పరామర్శించిన

### బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

,బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీం పేట్ గ్రామంలో బాన్స్వాడ మండల అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు మాదరి శివయ్య తల్లి క్రీస్తుషచులు మాదరి సాయవ్వ ఇటీవల మరణించడం జరిగింది .వారి స్వగృహంలో శివయ్యను పరామర్శించి మాదరి సాయవ్వ చిత్రపటానికి నివాళులర్పించిన బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నరసింహులు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరు సాయిలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులుమన్నే చిన్న సాయిలు,దేశాయిపేట్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్, బోర్లం గ్రామ మాల మహానాడు అధ్యక్షులుబేగరి డాక్టర్ సాయిలు,బాన్స్ వాడమార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం మోహన్. ఈ కార్యక్రమంలోఇబ్రహీంపేట్ గ్రామ మాల మహానాడు గ్రామ నాయకులు చెట్లూరు చిన్న సాయిలు, పాశం భూమయ్య, చెట్లూరు పెద్ద సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సధాశివనగర్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగంపల్లిలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్తా- సదాశివనగర్

సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా చత్రపతి శివాజీ యువసేన అఖండ భారత ప్రధాన కార్యదర్శి యోగేష్ ప్రభు జి, మహంతు శ్రీ కన్వరాజ్ బాబా, గుడిమెట్ రవి మహారాజ్ స్వామీజీ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. అందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడ వాలని పిలుపునిచ్చారు. వివిధ సంఘాల సహకారంతో పాటల పోటీలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూత్ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బోధన్‌లో టాస్క్ ఫోర్స్ దాడులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



జిల్లా పోలీస్ కమీషనర్ సింధూశర్మ అదేశాల మేరకు బోధన్ పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్ పోర్స్ సీఐ అంజయ్య సిబ్బందితో కలిసి అదివారం దాడులు నిర్వహించారు. పేకాట అడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకొని 31వేల రెండు వందలు ,24 సెల్ పోన్ లను స్వాధీనం చేసుకొని బోధన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పట్టణంలోని అనీషా నగర్ కాలనీలో కిరాణా షాపులో చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య,సిసిఎస్ సిబ్బంది దాడి చేయగా 8 చైనా మాంజ బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ సుమారు 8వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. షాపు యాజమాని జునైద్ ఖాన్ ను అదుపులోకి తీసుకోని బోధన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.


## ఇరవై మూడు సార్లు రక్త దానం చేసిన ఎడ్ల రాజుకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త భిక్కనూరు

కామారెడ్డి జిల్లా కేంద్రం కళాభారతి లో ఆదివారం కామారెడ్డి రక్త దాతల సమూహం ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు దాటి 18 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా రక్త దాతలను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. టెక్రియాల్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజు 23 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేసినందుకు ఆయనకు మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చేతుల మీదుగా శాలుతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, రక్త దాతల సమూహ నిర్వాహకులు డా. బాలు, మిత్ర బృందం పాల్గొన్నారు.

## పెన్సిల్ పై స్వామి వివేకానందుని విగ్రహం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ మోహన్ జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం భాగంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పెన్సిల్ లోని గ్రాఫైట్ పై స్వామి వివేకానందుని విగ్రహాన్ని తనలో ఉన్న కళా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకునే విధంగా విగ్రహాన్ని చెక్కడం జరిగింది.

## వంద పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం పనులను పరిశీలించిన

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రి పనులను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆదివారం పరిశీలించారు. శాసనసభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించినట్లు చైర్మన్ తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ పనుల కోసం మిషన్ భగీరథ నీటిని వాడాలని అందుకు కావలసిన ఏర్పాట్లను చేస్తామని ఆయన కాంట్రాక్టర్కు సూచించారు. పరితగతిన ఆసుపత్రి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండేలా చూడాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించినట్లు ఆయన తెలిపారు.

## విద్య అభివృద్ధి పై అవగాహన కల్పించిన సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడలోని రాజారాం దుబ్బాలో ఆదివారం సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ విద్యా విలువను తెలియచేస్తు,తెలంగాణ ప్రభుత్వం గురుకుల నోటిఫికేషన్ ఐదవ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినందున పేద విద్యార్థుల కోసం,చదువు కోడానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని విద్యా మరియు విద్యార్థులు అభివృద్ధి వాటి గురించి అవగాహన కల్పించారు.గురుకులాల సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.బాల బాలికల కోసం గురుకులాలే కాకుండా వసతి గృహాలు జిల్లాలో మరెన్నో ఉన్నాయని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిద్ధప్ప దేవిదాస్ శివ అమర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బద్దలు కొట్టి 17 లక్షలు దండిండ్రు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న ఎస్బిఐ ఏటీఎంను గుర్తు తెలియని అగంతకులు రాత్రి సుమారు మూడు గంటల సమయం లో ఏటీఎం చోరీకి పాల్పడ్డారు ముసుగులు ధరించి ముఖాలు కనపడకుండా దొంగలు ఏటీఎంలోకి ప్రవేశించి సీసీ కెమెరాలపై స్ప్రే చేసి గ్యాస్ కట్టర్ సహాయంతో మిషిన్ ను ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు ఏటీఎంలోని 17. 79 లక్షల రూపాయలను దొంగలించినారు ఎస్బిఐ ఎటిఎం సూపర్వైజర్ రాచర్ల ప్రవీణ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు

TIMES OF VARTHA (13-01-2025)mmA_times of varha main (13-2).qxd 1/13/2025 10:29 AM Page 7



## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడి యువకుడు బలవన్మరణం

## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట,12జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వర్ధన్నపేట కాంగ్రెస్ నేతలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజు పుష్ప గుచ్చం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నియామకం అయిన ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య లను మంత్రికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, పిన్నింటి అనిల్ రావు, బొమ్మినేని రాకేష్ రెడ్డి, పులి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గ నిర్దేశనం చేసిన మహనీయులు స్వామి వివేకానంద

### పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట,12జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



సమాజానికి మార్గ నిర్దేశనం చేసిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన చూపిన మార్గంలో పయనించి నేటి యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు. ఆదివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా హాజరై, వివేకానంద విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి మాట్లాడుతూ వివేకానంద, భగత్ సింగ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయటానికి ముందుకొచ్చిన భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాయపురపు కుమారస్వామి, తూళ్ల కుమారస్వామి, నాయకులు పోశాల వెంకన్న, నకరకంటి రవీందర్, నాంపెల్లి శ్రీనివాస్, సాయిలు, నాంపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

### ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, రూ.2150 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వర్ధన్నపేట,12జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులతో పాటు, రూ.2150 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామంలో చోటుచేసుకుంది. వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు తెలిపిన వివరాల ప్రకారం ల్యాబర్తి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు పేకాట శిబిరం పై దాడులు చేయడం జరిగిందని, ఈ దాడులలో భాగంగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.2150 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.




## బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం

# అన్ని రకాల వసతులు కల్పించాం

- అంగరంగ వైభవంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు
- ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు







**ఐనవోలు,12జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి 2025 బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు లు పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు, ఎమ్మెల్యే, చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి కండువా కప్పి వేద మంత్రాలతో అందరికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శ్రీ ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ల సహకారంతో బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉత్సవాలు సాఫీగా సాగేలా ముందుకు వెళ్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఈవో కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించి, ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఉత్సవాలు సాఫీగా సాగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ధర్మకర్తలు, ఆలయ ఈవో నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతిజ్యోతి ఫౌండేషన్ సేవలు అమోఘం

- రంగవల్లులతో సంక్రాంతి పండుగకు కొత్త శోభ
- సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేసి సందడి చేసిన మహిళలు
- ఘనంగా ముగిసిన క్రాంతిజ్యోతి సంక్రాంతి ముగ్గుల పోటీలు
- బహుమతులు అందజేసిన జైహింద్ గౌడ్, మమతా గౌడ్, సోదా రామకృష్ణ, దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్



**పరకాల,12జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనలో భాగంగా క్రాంతిజ్యోతి ఫౌండేషన్ స్థాపించి సంస్థ ద్వారా మహిళలకు, యువతుల సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తున్న క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ రజిని రుద్రమ సేవలు అమోఘమని నవ సంఘర్షణ సమితి జాతీయ చైర్మన్ జైహింద్ గౌడ్ అన్నారు. క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు జోరుగా సాగాయి. సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినులు, యువతులు, మహిళలు రంగు రంగుల ముగ్గులు వేసి సందడి చేశారు. రంగవల్లులతో సంక్రాంతి పండుగకు కొత్త శోభను తీసుకొచ్చారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్, నవ సంఘర్షణ సమితి తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ పన్యాల మమతా గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను అతిధులు పరిశీలించి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు బహుమతులతోపాటు ప్రశంసపత్రం అందజేశారు. ముగ్గుల పోటీలలో ప్రధమ బహుమతి గెలుపొందిన రమాదేవికి మూడు గ్రాముల బంగారం, ద్వితీయ బహుమతి గెలుపొందిన జ్యోతిశ్రీకి రెండు గ్రాముల బంగారం, తృతీయ బహుమతి గెలుపొందిన సిరి చందనకు ఒక గ్రాం బంగారం, వ్యాసరచన పోటీలలో ప్రధమ బహుమతి గెలుపొందిన శ్వేతకు ఒక గ్రాం బంగారం, కన్సోలేషన్ ప్రత్యేక బహుమతి గెలుపొందిన తంగళ్లపల్లి ఆకాంక్షకు ఒక గ్రాం బంగారం, కన్సోలేషన్ బహుమతులుగా ఇందిర, శిరీష, కవిత, వ్యాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన నక్షత్ర లకు నగదు బహుమతులు అందజేశారు. అదేవిదంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంక్రాంతి కానుకగా చీరెను అందజేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే సేవలను ఆదర్శంగా తీసుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు, మహిళలకు వివిధ రంగాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షణీయం అన్నారు. క్రాంతిజ్యోతి సంస్థకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని ఇంకా భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకుసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, కౌన్సిలర్లు ఏకు రాజు, మార్క ఉమా రఘుపతి గౌడ్, సదానందం, రజిని నవీన్, క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ప్రతినిధులు సాయి ముకేశ్, శ్రీచరణ్, ముస్తఫా, సాయి, ఎస్.విజయ, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
12-01-2025


# పోలీసుల పహారాలో భువనగిరి..

- పట్టణంలో 144 సెక్షన్ తెల్లవారుజాము నుండే టెన్షన్ టెన్షన్
- మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన బిఆర్ఎస్ భారీ ధర్నా భువనగిరి రోడ్డుపై బైఠాయింపు
- పోలీసుల అష్టదిగ్బంధంలో భువనగిరి రహదారులు
- రంగంలో అశ్వద్ధాళాలతో పహారా
- గృహనిర్బంధాలలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అగ్ర నాయకులు
- పోలీసుల వలయాలను ఛేదించి ధర్నా బైఠాయింపులులో పాల్గొన్న వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు
- స్థానికల సంస్థల ఎన్నికల ముందు బిఆర్ఎస్ కు ఊపిరి పోసిన కాంగ్రెస్ శ్రేణులు







**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో టిఆర్ ఎస్ నేతలు దూషించారంటూ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో చొరబడి ఫర్నిచర్ టీవీ, కెసిఆర్ ఫోటో తో పాటు ఇతర సామాగ్రి ని ధ్వంసం చేయడం పట్ల నిరసిస్తూ ఆదివారం భువనగిరిలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సారథ్యంలో చేపట్టిన ధర్మ, జూనియర్ కాలేజ్ ముందు రోడ్డుపై బైఠాయింపు కార్యక్రమం ఉద్రిక్తల మధ్య ముగిసింది. ఆదివారం పట్టణంలో పోలీసులు 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో భారీ బందోబస్తును రాచకొండ పోలీసులు ఏర్పాటు చేశారు, పరిస్థితులను నియంత్రించేందుకు పోలీసులు అశ్వదలాన్ని రంగంలో దింపారు. భారీ సంఖ్యలో టిఆర్ ఎస్ శ్రేణులు, నాయకులు పాల్గొనకుండా భువనగిరికి చేరుకోకుండా దారులన్నిటిని అష్టదిగ్బంధం చేశారు. రాష్ట్ర నాయకులు అందర్నీ ఎక్కడికక్కడ గృహ నిర్బంధంలో ఉంచారు. అయినప్పటికీ పోలీసుల వలయాలను చేయించుకుని మాజీ ఎమ్మెల్సీ కర్ణ ప్రభాకర్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వారి అనుచరులతో పాటు పోరుగు మండలాల నుంచి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ధర్నా, రోడ్డుపై బైఠాయింపులో పాల్గొన్నారు. వారిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు హంగామా చేశారు. ఎట్టకేలకు ఎమ్మెల్యేలతో సహా అగ్ర నాయకులందరినీ బలవంతంగా కారులో ఎక్కించి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. టిఆర్ఎస్ శ్రేణులు భారీ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ కార్యాలయంపై దాడి చేసి సంవత్సరానికి పాల్పడ్డవారిని వదిలేసి తమపై దౌర్జన్యంగా వ్యవహరించడం ఎంత పని మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి వాపోయారు. ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రజాపాలన అంటే శాంతియుతంగా బైఠాయించి ధర్నా చేస్తున్న వారిపై దౌర్జన్యం చేయడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఎట్టకేలకు టెన్షన్ టెన్షన్ల మధ్య పోలీసులు సంబంధంతో వ్యవహరించి ధర్నా బయటకాంపిలో పాల్గొన్న వందలాది మందిని అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఉద్రిక్తల మధ్య ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇంట్రాన్స్ లో ఉన్న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పలువురు ఆయన కాస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి భారీ బందోబస్తు మధ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. భువనగిరి బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాచకొండ పోలీసులతో పాటు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ లతో పాటు భారీ సంఖ్యలో ఏసీపీలో, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ట్రైనీ ఎస్సైలు, పోలీస్ ఫోర్స్ పాల్గొన్నది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ పోలీసు బలగాలతో నిండిపోయాయి. ప్రతి కదలికలను క్షుణ్ణంగా పరిశీలించుతు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ రాచకొండ పోలీసు జాగ్రత్తలు తీసుకోవడం విశేషం.తెలంగాణ ఉద్యమం అనంతరం ఈ స్థాయిలో పోలీస్ భారీ బందోబస్తు మధ్య బిఆర్ఎస్ ధర్నాలు రోడ్లపై బైఠాయింపులు చోటు చేసుకోవటం ప్ర ప్రథమం అని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

### బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో

# నయీమ్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయలేదా?

- ప్రభుత్వ, వక్ఫ్ భూములను కబ్జా చేస్తే సహించేది లేదు.
- రాజకీయాకు ఆతీతంగా ఫిర్యాదు చేస్తే ఒక ఇంచుభూమిని కూడా అన్యక్రాంతం కానియ్యను
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి విమర్శించడం అతని స్థాయి లేదు



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

తన నియోజకవర్గ కేంద్రమైన భువనగిరిలో కబ్జాలకు గురవుతున్న భూములపై రాజకీయాలకు ఆతీతంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. భువనగిరి పట్టణంలో కలిగి ఉన్న వక్ఫ్ భూములలో టిఆర్ఎస్ హయంలో కొందరు వక్ఫ్ బోర్డు నుండి లీజ్ డీడ్ తెచ్చుకొన్నట్లు తన దృష్టికి వచ్చిందని, అంతేగాక ఎవరైనా ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు భూములు కబ్జాలకు పాల్పడుతున్నట్లు రాజకీయాలకు ఆతీతంగా తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే సంబంధిత అధికారులతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేగాక అన్యక్రాంతమవుతున్న భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో గ్యాంగ్ స్టార్ నయీమ్ ప్రజలను భయభ్రాంతులను గురిచేసి వారి ఆస్తులను కబ్జా చేసింది నిజం కాదా అని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో పాల్గొని ఆయన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నయీమ్ అండతో అనేకమంది అతని అనుచరులు మున్సిపల్ పాలక వర్గంలో కౌన్సిలర్లు కాగలిగిన విషయం నిజం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నయీమ్ బలవంతంగా కబ్జా చేసి గుంజుకున్న వందలాది ఎకరాల భూములు ఎక్కడున్నాయని ఆయన మాజీ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. భువనగిరి శివారులో మాజీ ఎమ్మెల్యే 100 ఎకరాలలో చేసిన వెంచర్ లో ప్రభుత్వ భూములు ఉన్నాయని, విచారణ జరిపితే వెలుగు చూస్తాయని ఆయన వివరించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు డిగ్రీ కాలేజ్ కు ఆనుకొని ఉన్న గుట్టల నుండి వచ్చే భారీ వరదలు మాస్ కుంట చెరువుల గుండా దిగువున ప్రవహించకుండా అట్టి కుంటలను కబ్జా చేసేందుకు మట్టితో పూడ్చి వేస్తున్న విషయం నిజం కాదా అని ఎమ్మెల్యే ఆరోపించారు.తన 100 ఎకరాల వెంచర్ కోసం మాస్ కుంట చెరువులు, అసైన్ భూములు కబ్జా చేసిన విషయం నిజం కాదా అని పళ్ళ శేఖర్ రెడ్డికి సవాలు విసిరారు.. 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా అధికారం చలాయించిన పైల్ల శేఖర్ రెడ్డి 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలను తాను అడ్డు కున్నానని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునే వాడని ఆయన వివరించారు. రాజకీయాలలో కొనసాగుతున్న నాయకులు ఎన్నికల్లో ఓడిపోయిన, విజయం సాధించిన ప్రజల్లో మమేకమౌతూ వారికి చేదోడు వాదోడుగా ఉండేవాడే ప్రజా నాయకుడని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తన స్థాయిని మరిచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కించపరిచే విధంగా పరుషపదజాలంతో విమర్శించడం సహేతుకం కాదని ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి నిశితంగా విమర్శించారు. విమర్శలు ప్రతి విమర్శలు పద్ధతిగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల్లో సానుభూతి కోల్పోయిన టిఆర్ఎస్ నాయకులు మళ్లీ ప్రజల్లో పోయేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే రాస్తారోకోలు, రోడ్లపై బైఠాంపులు వాటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తన పదవి కాలంలో రైతులకు, ప్రజలకు కావలసిన సాగు తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కాలువలను నిర్మిస్తున్నామని తెలిపారు. నిత్యం తన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకే అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. వీలైతే భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సలహాలు ఇస్తే తమ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన మరోసారి పూర్తి చేశారు. ఈ సమావేశాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066